పదవులు తాత్కాలికం

ప్రజాసేవే శాశ్వతం

- అభివృద్ధి పనులే గుర్తింపును తెస్తాయి
- ఎమ్మెల్యే సునీతారెడ్డి
- ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘనంగా వీడ్కోలు

హత్నూర(సంగారెడ్డి): పదవులు తాత్కాకాదు.. ప్రజాసేవే శాశ్వతం అని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. ఎంపీపీ వావిలాల నర్సింహులు ఆధ్వర్యంలో ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలు వేరైనా అభివృద్ధి కోసం సమన్వయంతో పని చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందన్నారు. పదవులు ఐదేళ్లు మాత్రమే ఉంటాయన్నారు. కానీ.. ప్రజలకు అందించే సేవలు గుర్తింపును తెస్తాయని వివరించారు. ఎంపీటీసీలు, సర్పంచులు అధికారులతో సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టడంతోనే మండలం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. అనంతరం ఎంపీటీసీలు, సర్పంచులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఆంజనేయులు, వైస్ ఎంపీపీ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, ఎంపీడీవో శంకర్, ఎంపీఓ సువర్ణ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రాజేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హత్నూర: సన్మానం పొందిన ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సునీతారెడ్డి



పుల్‌కల్: సన్మానం పొందిన ఎంపీటీసీలతో జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీరెడ్డి

సునీత, ఎంపీటీసీలు, ఎంపీడీవో యాదగిరి, ఏవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భావోద్వేగానికి లోనైన ఎంపీపీ లావణ్య

సంగారెడ్డి టౌన్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లావణ్య అధ్యక్షతన బుధవారం ఎంపీటీసీల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో మండల అభివృద్ధికి అందరి సహకారంతో ఎంతో కృషి చేశామన్నారు. నా భర్త దుర్గేష్ బతికి ఉంటే మండలాన్ని మరింత అభివృద్ధి చేసేవారేమోనని కంటతడి పెడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. అభివృద్ధికి సహకరించిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. జెడ్పీటీసీ

కలిసికట్టుగా పని చేశాం

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనులు చేపట్టామని జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని మాదారం గ్రామంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీవైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సహకారంతో గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాయని వివరించారు. మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ముందుకు సాగాం

ఐదేళ్ల పదవీకాలంలో ప్రతిఒక్కరి సహకారంతో ముందుకు సాగామని గుమ్మడిదల ఎంపీపీ సద్ది ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారంతో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వారి నివేదికలను సభకు వివరించారు. విద్యుత్, వ్యవసా యం, కాలుష్యం, ఉద్యానవనశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులతో చర్చలు జరిపారు. అనంతరం పదవీ కాలం ముగియనుండటంతో ఎంపీడీఓ ఉమాదేవి ఆధ్వర్యంలో ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు ఎంపీటీసీలను సన్మానించారు.

ప్రజా సేవకులకు విరామం ఉండదు

పుల్‌కల్(అందోల్): ప్రజాసేవకులకు విరామం ఉండదని జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీరెడ్డి అన్నారు. ఎంపీపీ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చైతన్య విజయ్‌భాస్కర్‌రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టామని వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి ఎంతో తృప్తినిచ్చిందన్నారు. అనంతరం ఎంపీటీసీలకు ఘనంగా సన్మానించారు. రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, జోగిపేట ఆత్మకమిటీ మాజీ అధ్యక్షుడు యాదగిరిరెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్‌చారి, మాణిక్‌రెడ్డి, రవికుమార్, దుర్గయ్య, అలీం, ప్యాక్స్ డైరెక్టర్ మహేశ్‌బాబు పాల్గొన్నారు.



సంగారెడ్డి టౌన్: వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు



జిన్నారం: ఎంపీపీ, జెడ్పీటీసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీఓ ఉమాదేవి

మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశాం

జహీరాబాద్: కోహీర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ఎంపీపీ మాధవి అన్నారు. మండల పరిషత్ పాలక మండలి పదవీ కాలం ముగిసినందునా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి వచ్చిన నిధులను అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం కేటాయించినట్లు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాందాస్, వైస్ ఎంపీపీ షాకీర్‌అలీ, మండల ప్రత్యేక అధికారి జంగారెడ్డి, ఎంపీడీఓ భారతి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులను వివిధ శాఖల అధికారులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.



జహీరాబాద్: పాలకమండలి సభ్యులకు వీడ్కోలు చెబుతున్న ఎంపీడీఓ భారతి

మెరుగైన సేవలు అందించండి

ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్: వైద్యులు సేవాదృక్పథంతో మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. పట్టణంలోని సాయిసంజీవని ఆస్పత్రిలో చిన్నపిల్లల యూనిట్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నారాయణఖేడ్ ప్రాంతం వైద్యపరంగా చాలా వెనుకబడి ఉండగా ఇటీవల కాలంలో ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. తాను సేవా దృక్పథంతో ఆస్పత్రిని ఏర్పాటు చేసి పేదలకు సేవలు అందించానని గుర్తు చేశారు. అనంతరం ఆస్పత్రి నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ రాములు చిస్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, పెద్దశంకరంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయిని మధు, వైద్యులు జగన్మోహన్, సుష్మ, శ్రీరాం, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్‌చౌహాన్, రిటైర్డ్ ఏఎస్ఐ బాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సంజీవరెడ్డిని సన్మానిస్తున్న డాక్టర్లు

సరస్వతి శిశుమందిరానికి నగదు అందజేత

జహీరాబాద్ టౌన్: పెళ్లి రోజు పురస్కరించుకుని ప్రభుత్వ ఉద్యోగి తన వంతు సహాయం అందజేశారు. పట్టణానికి చెందిన శ్రీనివాస్‌జోషి వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం మొగుడంపల్లి మండలంలోని ధనసరిలో ఉన్న భారతి శిశుమందిరానికి సౌండ్ సిస్టమ్ అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని గడబజార్‌లో ఉన్న సరస్వతి శిశుమందిరానికి రూ.30 వేల నగదు అందజేశారు. ఝరాసంగంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు అల్మార అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ జోషి కుటుంబ సభ్యులు శివాజీ జోషి, హైందవి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్లు

మునిపల్లి(అందోల్): ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను చేపడుతున్నట్లు తహసీల్దార్ తెన్‌మొళి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూముల క్రయ, విక్రయాలలో భూములపై బ్యాంకు లోన్, మార్టిగేజ్ ఉంటే భూములను రిజిస్ట్రేషన్ చేయడం కుదరదన్నారు. మార్టిగేజ్, లోన్ క్లియర్‌గా ఉండాలని, భూములపై ఎలాంటి ఇబ్బందులు లేనివాటినే ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. కుల, ఆదాయం, నివాసం ధ్రువపత్రాలను ఆర్ఐ పంచనామ నిర్వహించి వాటిని ఎప్పటికప్పుడు మంజూరు చేస్తున్నామని వివరించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు ఆన్‌లైన్ ద్వారా పంపించడం జరుగుతుందన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు 08 మందికి జరిమానాతో పాటు ఒకరికి రెండు రోజులు, మరొకరికి మూడు రోజుల జైలు శిక్ష విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ లాలూ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం . సోమ, మంగళవారాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 10 మందిని అదుపులోకి తీసుకొని విచారించి బుధవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 08 మందికి రూ.2వేల చొప్పున జరిమానా విధించగా ఒకరికి రెండు రోజులు, మరొకరికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

ఖాజీపల్లికి ఆర్టీసీ బస్సు



ఆర్టీసీ బస్సు ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని ఖాజీపల్లి గ్రామానికి అధికారులు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ మాజీ చైర్మన్ రామకృష్ణ, కాలుష్య నియంత్రణ జేఏసీ చైర్మన్ దండె రమాకాంత్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దండె రమాకాంత్ మాట్లాడుతూ జేఏసీ ఆధ్వర్యంలో ఇటీవల మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశామని గుర్తు చేశారు. మంత్రి ఆదేశాల మేరకు గ్రామానికి ఆర్టీసీ బస్సును కేటాయించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ విజయ్‌కుమార్

కంది(సంగారెడ్డి): సోషల్ మీడియాను అతిగా వినియోగించరాదని ఇంద్రకరణ్ ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఎద్దుమైలారం ఆయుధ కార్మాగారం (ఓడీఎఫ్)లో ఉన్న జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్‌వాంటెడ్ లింక్స్, మెసేజులు, ఇన్‌స్టాగామ్ అకౌంట్లు, రీల్స్‌ను చూడటం వల్ల సైబర్ నేరగాళ్లు ఫొటోలను మార్ఫింగ్ చేసి నూడ్ ఫోటోలతో ఇబ్బంది పెట్టే ప్రమాదం ఉందన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్ 100కు ఫోన్ చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు జయంతివాణి, ఎన్‌సీసీ అధికారి విజయభాస్కర్, పాల్గొన్నారు.

రాయికోడ్ కేజీబీ విద్యాలయంలో...

రాయికోడ్(అందోల్): రాయికోడ్‌లోని కేజీబీ విద్యాలయంలో ఎస్ఐ వెంకట్‌రెడ్డి సైబర్ నేరాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటీపీలను షేరింగ్ చేయడం, ఉద్యోగ అవకాశాలంటూ మోసం చేయడం, హనీట్రాప్ ద్వారా జరిగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా స్మాట్ ఫోన్ వినియోగించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎస్ఓ దీపిక, సీఆర్‌టీలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకమిటీ డైరెక్టర్‌కు సన్మానం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన ఆరూర్ గ్రామానికి చెందిన మ్యాదర్ విఠల్‌ను బుధవారం మాజీ సర్పంచ్ మధు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాయకులు నాగేష్, మక్బూల్, నర్సింలు, బక్కయ్య, శ్రీను, హనుమంత్, బందేసాబ్ పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేయండి

ఎమ్మెల్యే మాణిక్‌రావుకు సీఐటీయూ నాయకుల వినతి

జహీరాబాద్ టౌన్: పట్టణంలో 50 పడకల ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ సీఐటీయూ నాయకులు బుధవారం ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో 3 వేల మంది ఈఎస్ఐ కార్డు హోల్డర్లు కలిగిన కార్మికులు ఉన్నారన్నారు. వీరి ద్వారా ఈఎస్ఐ బోర్డుకు సుమారు రూ.25లక్షల వరకు నిధులు వెళ్తున్నాయని తెలిపారు. కానీ.. కార్మికులకు వైద్య సేవలు అంతంత మాత్రంగా అందుతున్నాయన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పట్టణంలో ఈఎస్ఐ 50 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయంపై డైరక్టర్‌కు లేఖ రాస్తానని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పరిశ్రమల ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, నాయకులు సందీప్ రెడ్డి, శివరామరావు, నారాయణ, వంశీకష్ణ, విజయ్, మహేశ్వర్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'రైతు భరోసా'పై అభిప్రాయ సేకరణ

ఝరాసంగం(జహీరాబాద్): ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న రైతు భరోసా పథకంపై మండల పరిధిలోని ఏడాకులపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో బుధవారం రైతుల నుంచి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఉమ్మడి మెదక్ డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, జహీరాబాద్ ఏడీఏ భిక్షపతి హాజరై అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలపై ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్, సీఈఓ శ్రీశైలం, సొసైటీ వైస్ చైర్‌పర్సన్ కాంతమ్మ, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

మనూరులో...

నారాయణఖేడ్: రైతుబంధు పథకం అమలు తీరుపై మనూరు ప్రాథమిక సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్, వైస్‌చైర్మన్ వీరమ్మ హనుమంత్‌రెడ్డి, డైరెక్టర్లు విజయ్‌కుమార్, హన్మంత్‌రెడడ్డి, అశోక్, గోవింద్‌రావ్ పాటిల్, సీఈవో జనార్ధన్, అధికారులు విజయ్‌కుమార్, రాజ్‌కుమార్, అంజయ్య, ఏఈవో సంగమేశ్వర్, సాయికిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

బీడీఎల్ సీఐగా స్వామిగౌడ్

పటాన్‌చెరు టౌన్: బీడీఎల్ సీఐగా స్వామిగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రవీందర్‌రెడ్డి బదిలీపై హైదరాబాద్ ఐజీ కార్యాలయానికి వెళ్లగా ఆయన స్థానంలో మహబూబ్‌నగర్ టూ టౌన్ సీఐ స్వామిగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని సూచించారు.

వైద్యుల సేవలు మరువలేనివి

పటాన్‌చెరు: వైద్యుల సేవలు మరువలేనివని, అమ్మ మనకు జన్మనిస్తే డాక్టర్లు మనకు పునర్జన్మనిస్తారని లయన్స్ క్లబ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ బాశాట్టి కృష్ణ అన్నారు. అమీన్‌పూర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ అమీన్‌పూర్ అధ్యక్షుడు కృష్ణగౌడ్, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సిద్ది రాములు, జోన్ చైర్మన్ వెంకటేశం, ప్రమోద్‌రెడ్డి, శ్రీనాథ్, యాదగిరి, దాసు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి

మునిపల్లి(అందోల్): పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించాలని ఎంపీడీఓ హరినందన్‌రావు అన్నారు. ఎంపీపీ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరితహారం మొక్కలు, తాగునీటి సరఫరా, మురుగు కాలువల శుభ్రత వంటి అంశాలను సమావేశంలో చర్చించారు.

క్రషర్లను తొలగించాలని ఫిర్యాదు

జిన్నారం(పటాన్‌చెరు): కంకర క్రషర్‌లను తక్షణమే తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మాదారం గ్రామ కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. కంకర క్రషర్‌లను తరలించాలని కోరుతూ కాంగ్రెస్ నేత రాజుగౌడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ భిక్షపతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు క్రషర్లకు లీజ్ గడువు ముగిసినా కొనసాగుతున్నాయన్నారు. అధికారులు క్రషర్లను తరలించాలని డిమాండ్ చేశారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మండల అభివృద్ధికి కృషి

ఎంపీపీ రవీందర్‌గౌడ్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ

జిన్నారం(పటాన్‌చెరు): మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీపీ రవీందర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు వావిలాల, చౌదరిగూడెం, కొర్లకుంట, మాదారం, కొడకంచి, మంగంపేట్, ఊట్ల, రాళ్లకత్వ, అండూర్, శివానగర్, ఇమామ్‌నగర్ గ్రామాల్లో రూ.30లక్షల నిధులతో ఎంపీడీవో అరుణతో కలిసి అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని, త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. మరో 10 రోజుల్లో రూ.3కోట్ల నిధులతో మంత్రి దామోదర రాజనర్సింహ చేత అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామని వివరించారు. మండలాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీలు లావణ్య, సంతోష, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణ, నాయకులు సత్యనారాయణ, జయప్రకాశ్, రాజుగౌడ్, నరేందర్, రవి, రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ మండల పరిషత్‌లకు అధికారుల నియామకం

సంగారెడ్డి టౌన్: జిల్లాలోని వివిధ మండలాల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో జిల్లా అధికారులు ఆయా శాఖల అధికారులు నియామకాలు చేపట్టినట్లు కలెక్టర్ క్రాంతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 25 మండలాలకు వివిధ శాఖల అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

◆ గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని అత్నూర్ గ్రామంలో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఎంపీపీ అంజమ్మ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గౌసోద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సాబేర్ హుస్సేన్, ఎంపీడీఓ సురేష్, మాజీ జెడ్పీటీసీ శివాజీరావు పాటిల్, రఫీయోద్దీన్, అశోక్‌పాటిల్, నీలయ్యగౌడ్ పాల్గొన్నారు.

◆ ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో నిర్మించనున్న హనుమాన్ ఆలయ నిర్మాణం కోసం బుధవారం చిలప్‌చెడ్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షురాలు లక్ష్మీదుర్గారెడ్డి రూ. 10 వేల విరాళం అందజేశారు.

◆ జోనల్ కమిషనర్ పర్యటన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతినగర్, రామచంద్రాపురం డివిజన్‌లలో జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించేందుకు కార్పొరేటర్ పుష్పతో కలిసి కాకతీయ నగర్ సొసైటీ కార్యాలయ ఆవరణలోని ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా అశోక్‌నగర్, జ్యోతినగర్ కాలనీ, శ్రీసాయినగర్ కాలనీలోని పర్యటించి థీమ్ పార్కును సందర్శించారు. అనంతరం పట్టణంలోని రాయసముద్రం చెరువును సందర్శించారు. డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరగా జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ పుష్ప పేర్కొన్నారు.

భారతినగర్ డివిజన్‌లో..

భారతినగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో రైతుబజార్, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను జోనల్ కమిషనర్ పరిశీలించారు. బీడీఎల్ కాలనీలో పార్కు అభివృద్ధి, హెచ్ఐజీలో రోడ్డు నిర్మాణం, మ్యాక్‌సొసైటీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయాలని కార్పొరేటర్ సింధురెడ్డి కోరగా నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

◆ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

నారాయణఖేడ్: బదిలీ అయినన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాశీనాథ్ జాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేసే సమయంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బదిలీ అయినన సీనియర్ ఉపాధ్యాయులను రిలీవ్ చేసి జూనియర్ ఉపాధ్యాయుల స్థానంలో మరో ఉపాధ్యాయుడు వచ్చే వరకు రిలీవ్ చేయకపోవడంతో బదిలీ అయిన ఉపాధ్యాయులు సర్వీస్ కోల్పోతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి బదిలీ అయిన వారిని రిలీవ్ చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి ఏశప్ప, నరేష్, అనురాధ, నర్సయ్య, డివిజన్ నాయకులు హరిసింగ్, రాజు, జ్యోతి, లింగం, రాములు, అంజయ్య, శ్రీరాం నాయక్, రాములు, అప్పారావు, సర్దార్, వాసునాయక్, శివకుమార్ పాల్గొన్నారు.

◆ చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని నారింజ ప్రాజెక్టు వద్ద గుర్తుతెలియని వ్యక్తి మంగళవారం రాత్రి స్పృహ తప్పి పడిపోయాడు. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా జహీరాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కొత్తూర్(బి) గ్రామ పంచాయతీ కార్యదర్శి హనుమయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

◆ పార్కు పరికరాలకు మరమ్మతులు

నారాయణఖేడ్: పట్టణంలోని ఆక్సిజన్ పార్కులో వ్యాయామాలకు సంబంధించిన పరికరాలతో పాటు గేట్లు పాడైపోవడంతో బుధవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌ల పర్యవేక్షణలో మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మరమ్మతులు చేయించినట్లు తెలిపారు.

◆ అభివృద్ధి పనుల పరిశీలన

నారాయణఖేడ్: మండలం చల్లగిద్ద తండాలో నిర్మించిన మురుగుకాలువ, భవానీమాత, సేవాలాల్ హారాజ్ ఆలయాలతో పాటు అంగన్వాడీ కేంద్రాన్ని ఖేడ్ జెడ్పీటీసీ లక్ష్మిబాయి బుధవారం పరిశీలించారు. అనంతరం ర్యాకల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ పరికరాలను పంపిణీ చేశారు. ఆమె వెంట జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు రవీందర్‌నాయక్, ఖేడ్ నియోజకవర్గ బీఆర్ఎస్ అధ్యక్షుడు అంజాగౌడ్, మాజీ సంర్పంచ్‌లు అంజయ్య, రాజునాయక్ ఉన్నారు.